ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్, తమిళనాడు శాసన సభ ఎన్నికలకు ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది.
2. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగినప్పటికీ, దేశంలో వంట గ్యాస్ సరఫరాకి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది.
3. పాకిస్థాన్లోని ఇస్లామాబాద్ లో అమెరికా ఇరాన్ మధ్య జరగవలసిన శాంతి చర్చల గురించి అనిశ్చితి కొనసాగుతోంది.
4. **IPL** క్రికెట్ లో సన్ రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మ్యాచ్ ఇంకొద్ది సేపట్లో హైదరాబాద్ లో ప్రారంభమవుతుంది.

**CAMPAIGNING-TN-WB**:

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలతో పాటు పశ్చిమ బెంగాల్‌లో మొదటి దశ ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రంతో ముగిసింది. తమిళనాడులో ఒకే విడతలో ఎన్నికలు, పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడత పోలింగ్ గురువారం నాడు జరుగుతాయి. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజైన ఈరోజు కేంద్ర హోంమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా పశ్చిమ వర్ధమాన్‌లోని కుల్తీ, సిలిగురిలో జరిగిన ర్యాలీలలో ప్రసంగించారు. అసన్సోల్‌లో జరిగిన రోడ్ షోలో బిజెపి నాయకురాలు రేఖా గుప్తా పాల్గొన్నారు. మరోవైపు తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హల్దియాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్, లెఫ్ట్ ఇతర పార్టీలు కూడా తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఈరోజు ప్రచారం చేశారు. ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి సేలంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. టీవీకే వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ చెన్నైలో ప్రచారం నిర్వహించారు.

NSD

**REV WB-CAMPAIGNING:**

పశ్చిమ బెంగాల్ లో ప్రచార చివరి రోజైన నేడు కేంద్ర హోంమంత్రి, బిజెపి సీనియర్ నాయకుడు అమిత్ షా పశ్చిమ వర్ధమాన్‌లోని కుల్తీలో భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో అవినీతి వేళ్లూనుకుపోయిందని, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, వారిపై జరుగుతున్న వరుస దాడులే ఇందుకు నిదర్శనమని పేర్కొన్న ఆయన.. ఈ వైఫల్యాలకు ముఖ్యమంత్రి సిగ్గుపడాలని విమర్శించారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకుంటోందని, అక్రమ మైనింగ్ స్మగ్లింగ్‌కు పాల్పడుతోందని హోంమంత్రి ఆరోపించారు. అసన్సోల్‌లో జరిగిన రోడ్ షోలో బిజెపి నాయకురాలు రేఖా గుప్తా పాల్గొన్నారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హల్దియాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ బిజెపివి అన్నీ దొంగ హామీలని కొట్టిపారేశారు. కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తమ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించాయి.

NSD

**TN-CAMPAIGNING:**

తమిళనాడులో ఎన్డీయే కూటమికి అనుకూలంగా భారీ ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తోందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. సేలంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిసి ప్రచారం నిర్వహించిన AIADMK ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి.. డీఎంకే కుటుంబ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. తూత్తుకుడిలో ప్రచారం చేసిన డీఎంకే ఎంపీ కనిమొళి తమ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు. కోయంబత్తూర్ సౌత్ అభ్యర్థి వానతీ శ్రీనివాసన్‌కు మద్దతుగా బిజెపి నేత కె. అన్నామలై ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఎడప్పాడి పళనిస్వామి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో నాలుగు ప్రధాన పార్టీలతో పాటు చిన్న పార్టీలు ఉన్నాయి. డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌లో 16 పార్టీలు ఉన్నాయి. అన్ని పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు ముమ్మరంగా ప్రచారం చేశాయి..

NSD

**ECI-IEVP**:

తమిళనాడు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు అంతర్జాతీయ ఎన్నికల సందర్శకుల కార్యక్రమం (IEVP), 2026 రెండో దశను ప్రారంభించింది. న్యూఢిల్లీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్'లో

ముఖ్య ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీలోని వివిధ దేశాల దౌత్య కార్యాలయాల ప్రతినిధులతో సహా మొత్తం 17 దేశాలకు చెందిన 34 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రతినిధులకు ఈవీఎం పనితీరుపై ప్రదర్శన ఇచ్చారు ఓటింగ్ ప్రక్రియపై ప్రత్యక్ష అనుభవం పొందేందుకు వారు మాక్ పోలింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఈ ప్రతినిధుల బృందం రేపు పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించనుంది. అక్కడ వారు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, జిల్లా కంట్రోల్ రూమ్ లు. మీడియా మానిటరింగ్ సెంటర్లను సందర్శిస్తారు. అంతేకాకుండా, ఈ నెల 23వ తేదీ ఉదయం క్షేత్రస్థాయిలో జరిగే అసలు పోలింగ్ ప్రక్రియను వారు స్వయంగా వీక్షించనున్నారు.

NSD

**FUR. REV. INTERMINISTERIAL BRIEFING:**

దేశవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్‌పీజీ సరఫరా సాధారణంగా ఉందని, ఎక్కడా ఎల్‌పీజీ నిల్వలు ఖాళీ అయినట్లు dry out నివేదికలు అందలేదని ప్రభుత్వం ఈరోజు స్పష్టం చేసింది. పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిణామాలపై న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ఎల్‌పీజీ ధరలు పెరిగినప్పటికీ, ఎటువంటి అంతరాయం లేకుండా దేశీయ సరఫరాను నిర్ధారించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె తెలిపారు.

BYTE ... SUJATA SHARMA

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. పశ్చిమ ఆసియా ప్రాంతంలోని పరిణామాలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని చెప్పారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ యూఏఈ పర్యటనను, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ సౌదీ అరేబియా పర్యటనను ప్రస్తావిస్తూ.. గల్ఫ్ దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని అన్నారు. పశుసంవర్ధక పాడి పరిశ్రమ విభాగం డైరెక్టర్ పూజా రుస్తగీ మాట్లాడుతూ.. పశ్చిమ ఆసియా సంక్షోభం ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా పాలు సేకరించడం, ప్రాసెసింగ్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలగలేదని చెప్పారు. పాలు  పాల ఉత్పత్తుల ధరలు స్థిరంగా ఉన్నాయని, డైరీ రైతులకు చెల్లింపులు సకాలంలో జరుగుతున్నాయని ఆమె తెలిపారు.

NSD

**REV. VP CIVIL SERVICE DAY:**

ప్రభుత్వ పథకాలను, విధానాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో సివిల్ సర్వీసెస్ కీలక పాత్ర పోషిస్తాయని ఉపరాష్ట్రపతి **సి.పి. రాధాకృష్ణన్** అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన **సివిల్ సర్వీసెస్ దినోత్సవం** సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను నిజమైన అర్థంలో అమలు చేసేది సివిల్ సర్వెంట్లేనని ఆయన కొనియాడారు. వారి అంకితభావం వల్లే ప్రభుత్వం అనేక విజయాలను సాధించగలిగిందని పేర్కొన్నారు. ప్రణాళికలు రాజధాని ఢిల్లీలో రూపొందించవచ్చని, అయితే మారుమూల గ్రామాల్లో ఫలితాలు రావాలంటే అవి చిత్తశుద్ధితో అమలు కావాలని ఉపరాష్ట్రపతి ఉద్ఘాటించారు. సివిల్ సర్వీసెస్‌లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**BYTE ... CP RADHAKRISHNAN**

NSD

**FUR REV EVE US-IRAN TALKS:**

**పాకిస్థాన్ రాజధాని** ఇస్లామాబాద్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చల చుట్టూ అనిశ్చితి నీడలు ముసురుకున్నాయి. ఇరాన్ మొండిపైఖరి వైట్ హౌస్ నుండి వెలువడుతున్న పరస్పర విరుద్ధ సంకేతాలు ఇందుకు ప్రధాన కారణం అని భావిస్తున్నారు. బెదిరింపుల నీడలో చర్చలను నిర్వహించడాన్ని టెహ్రాన్ అంగీకరించబోదని, యుద్ధ క్షేత్రంలో కొత్త ఎత్తుగడలను ప్రదర్శించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రధాన చర్చల ప్రతినిధి, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ గాలిబాఫ్ సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. మరోవైపు, టెహ్రాన్ నుండి ఎటువంటి ప్రతినిధి బృందం ఇప్పటి వరకు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్లలేదని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ఈరోజు తెలియచేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో యుద్ధం విషయంలో మిశ్రమ సంకేతాలిచ్చారు. ఈ యుద్ధాన్ని ముగించేందుకు తానేమీ తొందరపడటం లేదని ఆయన ప్రకటించారు. రేపటితో ముగియనున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించే అవకాశం చాలా తక్కువని ఆయన వ్యాఖ్యానించారు. ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ఇరాన్‌లో కనీసం 3,375 మంది, లెబనాన్‌లో 2,290 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

NSD

**PAK-AMNESTY INTERNATIONAL:**

పాకిస్థాన్‌లో పౌర స్వేచ్ఛపై పెరుగుతున్న ఆంక్షల పట్ల అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ 'అమ్నెస్టీ ఇంటర్నేషనల్', ఆందోళన వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్యం, శాంతియుత సమావేశాలు రాజకీయ కార్యకలాపాలపై విధిస్తున్న ఆంక్షలను ఈ సంస్థ ప్రధానంగా ప్రస్తావించింది. ఆన్‌లైన్ ప్రసంగాలు ఉగ్రవాద

వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన చట్టాలలో తెచ్చిన మార్పులు పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు ప్రతిపక్ష నాయకుల అరెస్టులకు దారితీశాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదికలో పేర్కొంది.

NSD

**ఐపీఎల్ క్రికెట్:**

ఐపీఎల్‌లో భాగంగా ఈరోజు రాత్రి 7:30 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడనున్నాయి. నిన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 99 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై ఘనవిజయం సాధించింది.

NSD

**TAPAN :MEENU EP-I 21.04.2026**

**CAMPAIGNING-TN-WB**

Campaigning for assembly elections in Tamil Nadu and first phase in West Bengal came to an end this evening. Single-phase polling in Tamil Nadu and first phase of voting in West Bengal is scheduled to take place on Thursday. In West Bengal, on the final day of campaigining, Union Home Minister and senior BJP leader Amit Shah addressed rallies at Kulti in West Bardhaman and in Siliguri. BJP leader Rekha Gupta joined a road show in Asansol. On the other hand Trinamool Congress President and West Bengal Chief Minister Mamata Banerjee addressed a public meeting in Haldia. Congress, Left and other parties also campaigned in support of party candidates across the state. In Tamil Nadu, Union Minister Piyush Goyal campaigned in the state today. The General Secretary of AIADMK, Edappadi Palanisamy addressed public meeting at Salem. TVK founder, actor, and politician Vijay campaigned in Chennai.

**<><><> SWATI/CB/1810**

**TAPAN : SAPNA EP-I 21.04.2026**

**REV WB-CAMPAIGNING**

Campaigning for the the first phase of Assembly election in West Bengal ends this evening. On the final day, Union Home Minister and senior BJP leader Amit Shah addressed a massive rally in Kulti, West Bardhaman. Mr Shah launched a sharp attack on the ruling Trinamool Congress, alleging widespread corruption and lawlessness under Chief Minister Mamata Banerjee’s government. He claimed women are unsafe in the state, pointing to repeated incidents of violence against them, and said the Chief Minister should be ashamed of such failures. The Home

Minister further accused the state government of selling jobs for money, allowing illegal mining, and engaging in unlawful smuggling. He promised that if the BJP comes to power, good governance will be ensured, a Uniform Civil Code will be implemented, and one lakh jobs will be created every year. Shah also assured that no welfare schemes would be discontinued. In a stern warning, he declared that after the vote count, if the BJP forms the government, corrupt leaders will be sent to jail. BJP leader Rekha Gupta joined a road show in Asansol. On the other hand Trinamool Congress chief and West Bengal Chief Minister Mamata Banerjee addressed a public meeting in Haldia and accused BJP of false promises. Congress, Left and other parties are also canvassing in support of party candidates across the state.

**<><>SANDIPON DAS GUPTA/KOLKATA/MAIL/1603 HRS**

**GAURAV : SAPNA DP-I 21.04.2026**

**TN-CAMPAIGNING**

In Tamil Nadu, Union Minister Piyush Goyal claimed that a massive wave in favour of the NDA is evident and clear. The General Secretary of AIADMK, Edappadi Palanisamy, blamed the DMK for a dynastic rule. Campaigning at Salem today with NDA partners, he said that the State is infested with law and order issues, and it needs an efficient Government. He also said that the successful schemes implemented by the AIADMK Government were conveniently shelved. DMK MP Kanimozhi today campaigned at Thoothukudi, explaining the achievements of the DMK Government. BJP leader K.Annamalai participated in a two-wheeler rally in support of Vanathi Srinivasan at Coimbatore South. She asserted that the DMK did not take any action on Senthil Balaji, despite the cases, but made him a candidate in this election. PMK leader Dr Anbumani Ramdoss, while campaigning at Salem, said that violence against women was on the rise and people wanted relief from that and criticised the DMK for not allowing the Women's Reservation Bill to be passed. TVK founder, actor, and politician Vijay is campaigning in Chennai.

**V/C-JOY**

***The campaigning, which began on the 10th of this month, will end this evening. The NDA alliance led by Edappadi Palanisamy, the General Secretary of the AIADMK, has four big partners and smaller parties in it. The DMK-led Secular Progressive Alliance has 16 parties in it. The campaigning has been consistent from all the parties, garnering votes for their alliance. The Tamilaga Vetri Kazhagam, led by actor politician Vijay, and NTK, led by Actor Seeman, are contesting independently in this election. The All India Puratchi Thalaivar Makkal Munnetra Kazhagam, led by V.K.Sasikala and PMK founder Dr Ramadoss, has allied to face the election. A total of 4023 candidates are in the fray, and***

***<u>everyone is trying to reach the last voter possible for canvassing.</u>***

**<><>JOY/CHENNAI/MAIL/1353 HRS**

**TAPAN EP-I 21.04.2026**

**ECI-IEVP**

The Election Commission today commenced the second phase of International Election Visitors' Programme (IEVP), 2026 for the ongoing Assembly Elections in Tamil Nadu and West Bengal. Chief Election Commissioner Gyanesh Kumar inaugurated the programme at the India International Institute of Democracy and Election Management in New Delhi. The Commission in a statement said that a total of 34 delegates from 17 countries including representatives from their Foreign Missions in Delhi will be participating in the programme. The delegates were given demonstration of the EVM and also took part in the mock poll to get a hands-on experience of the voting process. The delegates will be travelling to West Bengal and Tamil Nadu tomorrow where they will visit the dispatch and distribution centres and other facilities including the District Control Rooms and the Media Monitoring Centres. They will also witness the actual polling in the morning of 23th of this month.

The IEVP is a flagship program of the ECI for international cooperation and engagement with the Election Management Bodies (EMBs) of other countries and International Organizations.

**ANAND/1817 HRS**

**TAPAN EP-I 21.04.2026**
**FUR. REV. INTERMINISTERIAL BRIEFING**

The Government today said that the domestic LPG supply across the country remains normal and no dry out has been reported at any LPG distributor across the country. Addressing the Inter-Ministerial briefing on Recent Developments in West Asia in New Delhi, Joint Secretary at the Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said that despite the increased prices of crude oil and LPG in the international market, the government strived to ensure the domestic supply of LPG without any disruption.

**BYTE-SUJATA SHARMA**

Additional Secretary at the Ministry of Port, Shipping and Waterways, Mukesh Mangal said that the reduction of 97 percent in container dwell time at

western ports has brought relief to the exporters. He added that the average yard occupancy has also been reduced to 60 percent from 80 percent, highlighting better coordination between shipping lines and exporters during the conflict. Mr Mangal said that all Indian seafarers are safe in the Persian Gulf region. He stated that all Indian vessels and crew currently in the Persian Gulf region are being closely monitored by the government.

**BYTE- MUKESH MANGAL**

Addressing the media, Spokesperson of Ministry of External Affairs Randhir Jaiswal said that the government is following the developments in the West Asia region very closely. Noting the visits of External Affairs Minister Dr S Jaishankar to UAE and National Security Advisor Ajit Doval to Saudi Arabia, he said that the government has also maintained India's outreach to the countries in the Gulf region. He added that Commerce and Industry Minister Piyush Goyal has also held multiple engagements with counterparts across the Gulf. Mr Jaiswal said that these coordinated efforts are aimed at addressing key shared concerns between India and Gulf nations, including energy security, welfare of the Indian diaspora, and other issues of mutual interest.

**BYTE-RANDHIR JAISWAL**

Addressing the briefing, Additional Secretary (Gulf) at the Ministry of External Affairs Aseem Mahajan said that twelve Indian seafarers, who were stuck in Iraq, arrived in Mumbai yesterday following the opening of Iraq's airspace. He added that Indian missions in Baghdad rendered all assistance to them and facilitated their return to India. He further informed that the flights are operating from various airports in Saudi Arabia and Oman to different destinations in India.

**BYTE- ASSEM MAHAJAN**

Briefing the media, Director at the Department of Animal Husbandry and Dairying, Puja Rustagi said that the milk procurement, processing and supply across the country remain uninterrupted amid the ongoing West Asia crisis. She added that the prices of milk and milk products are stable. Ms Rustagi added that no supply disruption has occurred in the market, and payments to dairy farmers have continued throughout the crisis period. She further noted that the department has been closely monitoring the situation and taken a series of proactive measures to ensure smooth operations in the dairy value chain.

**BYTE-SUJATA SHARMA**

**SHIVANG/SAKLEN/1746 HRS**

**TAPAN EP-I 21-04-2026**

**REV. VP CIVIL SERVICE DAY**

Vice President C.P. Radhakrishnan today said that the Civil Services play a predominant role in implementing the government's plans and policies at the grassroots level. Addressing the Civil Services Day in New Delhi, Mr Radhakrishnan commended civil servants as the true implementers of government policies, and said that their dedication has been instrumental in the achievements of the government. The Vice President also said that plans can be made in capital Delhi, but fruitful results in remote villages come only when they are implemented in their true sense. He urged civil servants to ensure that their work reaches the remotest corners, transforms lives, addresses grievances, and empowers citizens, strengthening the values of equality, dignity, and justice. The Vice President also encouraged civil servants to embrace emerging technologies such as Artificial Intelligence, Machine Learning, Natural Language Processing, and Blockchain. Mr Radhakrishnan further expressed satisfaction at the increasing participation of women in civil services. He added that women are playing a leading role in development, supported by initiatives such as Lakhpati Didis and Namo Drone Didis. On the occasion he also highlighted key achievements of the government, including nearly 25 crore people being lifted out of poverty, the construction of over 4 crore houses for the poor, and the development of border villages as vibrant communities.

**BYTE - VICE PRESIDENT**

Calling Sardar Vallabhai Patel the father of All India Services, the Vice President said that Sardar Patel brought the nation together under a shared spirit of service and unity. He said that the steps of Sardar Patel have enabled the country's journey from colonial India to Viksit Bharat. Mentioning several initiatives of the government, Mr Radhakrishnan said that, be it infrastructure, health or education, India now holds a place of pride on the global stage.

**BYTE- C.P.RADHAKRISHNAN**

In his address, Union Minister of State for Personnel and Public Grievances Dr Jitendra Singh said that under the leadership of Prime Minister Narendra Modi there has been a paradigm shift in governance. He said that over the last 12 years the country shifted from administration centric governance to citizen-centric governance.

**VISHNU/ANKIT/SAMARTH/1732 HRS**

**TAPAN EP-II 21.04.2026**

**FUR REV EVE US-IRAN TALKS**

A cloud of uncertainty has settled over potential US-Iran negotiations in Islamabad, fueled by a combination of Iranian defiance and shifting signals from

the White House. It comes as Iran's chief negotiator and parliament speaker Mohammed Bagher Ghalibaf in a social media post said, Tehran does not accept negotiations under the shadow of threats and the Islamic Republic has been preparing to reveal new cards on the battlefield. Meanwhile, Iranian state television also issued an on-screen alert today saying that no delegation from Tehran has visited Islamabad in Pakistan so far. The alert likely reflects the internal debate ongoing within Iran's theocracy as it weighs how to respond to the US Navy's seizure of an Iranian container ship over the weekend. Last time, Parliamentary speaker Mohammad Bagher Qalibaf led the Iranian side. On the other hand, US President Donald Trump offered mixed messages about the path ahead for the United States' war against Iran, declaring that he was in no rush to end the conflict. President Trump has indicated that US Vice President JD Vance is expected to lead an American team to the talks. Mr Trump said he is highly unlikely to renew the ceasefire before it expires tomorrow.

**SWATI/PTI/1752**

**TAPAN EP-II 21/04/26**

**PAK-AMNESTY INTERNATIONAL**

Global rights watchdog Amnesty International has flagged growing restrictions on civil liberties in Pakistan, citing curbs on free speech, peaceful assembly and political activity. According to Amnesty International annual report, changes to laws related to online speech and anti-terror activities have led to arrests of journalists, activists and opposition figures, and warned that authorities are increasingly using cybercrime and security laws to silence dissent. The report also raised concerns over enforced disappearances, saying protests in Balochistan and Sindh were suppressed. It said Pakistan’s 27th constitutional amendment weakened judicial independence and expanded immunity for top state offices, while censorship and internet restrictions have intensified, including alleged arbitrary online shutdowns.

<><><>**JPG/IANS/1754 HRS**

**DAY IPL**

In IPL Cricket, Sun Risers Hyderabad will face Delhi Capitals at Rajiv Gandhi International Stadium in Hyderabad at 7:30 this evening. Yesterday, Mumbai Indians defeated Gujarat Titans by 99 runs in a league-stage match at the Narendra Modi Stadium in Ahmedabad. Put into bat first, Mumbai Indians posted 199 runs for five wickets in 20 overs, riding on Tilak Varma’s maiden unbeaten century in just 45 balls. In reply, Gujarat Titans were bundled out for 100 runs in 15.5 overs. Tilak Varma was named the player of the match.